తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం 3 మే 2024 | పేజీలు : 08
Follow :



- నాలాను మింగి.. బఫర్ జోన్‌లో నిలిచి.. హైటెన్షన్ లైన్‌ను తాకిన భూదాహం
- నాలాను కబ్జా చేసి అడ్డగోలు నిర్మాణం చెపట్టిన ఓ బిల్డర్
- అక్రమ నిర్మాణాని సిటీ ప్లానర్ అండదండలు
- అన్ని తెలిసినా జెడ్‌సి మౌనం..?
- సిటీ ప్లానర్ వక్రబుద్ధితో నిర్మాణానికి అన్ని అనుమతులు
- ఇరిటేషన్ తెప్పిస్తున్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తీరు
- పైసా పడేస్తే ఏ పనైన ఐపోతాది అన్నదానికి ఈ అక్రమ భగోతమే నిదర్శనం

## భరత్‌నగర్ నాల
# బరాబర్ కబ్జా

### భరత్‌నగర్‌లో ఏళ్ళనాటి నాల...

గుట్టు చప్పుడు కాకుండా కబ్జాకు గురైంది. నాలను కబ్జా చేసి బఫర్ జోన్‌లో నిర్మాణం చేపట్టి హైటెన్షన్ లైన్ కింద ఉన్న కూడా పర్మిషన్ ఎలా ఇచ్చారో అని ప్రజలు ఆశర్యపోతున్నారు. ఇంత ఓపెన్‌గా కబ్జాలు జరుగుతున్న ఉన్నతాధికారులు ఎందుకు స్పందించలేదు. తెలిసి కూడా అక్రమ నిర్మాణదారుడు వేసిన అమ్యామ్యాలకు లొంగి అటువైపు చూడకపోవటం చూసి ప్రజలు విస్తుపోతున్నారు

**కూకట్ పల్లి మే 02(జనంసాక్షి):** భరత్ నగర్ నాలాను కబ్జా కబ్జాకు పూర్తి సహకారం అందిస్తున్న జిహెచ్‌ఎంసి అధికారులు సిటీ ప్లానర్ తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి అక్ర నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేసినట్టు పొంగి పోతున్నారు. టిఆర్ఎస్ పాలనలో చెరువులను కబ్జా చేయడమే కాకుండా నాలాలను కూడా కబ్జా చేసిన విధంగానే అధికారం అండతోనే భరత్ నగర్‌లో నాలాను కబ్జా చేసి అక్రమ నిర్మాణాన్ని నిర్మిస్తున్న బిల్డర్..నాలాలను కాపాడవలసిన అధికారులే. ఇరిగేషన్ జిహెచ్‌ఎంసి అధికారులే నాళాలు కురిచించుకుపోతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తూ నాలాలపై కూడా అందిన కాడికి దండుకొని పబ్బం గడుపుకోవడంలో ముందుంటున్నారు. భారీ వర్షాలకు నాళాలు, కాలువలు పొంగి భాగ్యనగరమంతా నీటిలో మునుగుతుంటే అప్పుడు ఈ జిహెచ్‌ఎంసి అధికారులు నీళ్లను తొలగించడానికి నానా ఇబ్బందులు పడతారు. ముందే నాళాలు కబ్జాలు అవుతున్న సంఘటనలను వారి దృష్టికి తీసుకు వస్తున్న ఏమి చేయలేకపోతున్నా జిహెచ్‌ఎంసి ఇరిగేషన్ అధికారుల పై పైఅధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుకుంటున్నారు.

2

## కాటేదాన్‌లోని గోదాంలో నిషేధ
# నల్లమందు ఓపియం పట్టివేత



2

- రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న నల్లమందు బొలెరో వాహనంతో సీజ్ చేశారు
- దీని విలువ సుమారు 1 కోటి 73 లక్షలు, 10 సెల్ ఫోన్లు ఓ నిందితుని అదుపులోకి తీసుకున్నారు

*శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేధాన్, బాబుల్‌రెడ్డి నగర్‌లలో పలు గోదాముల్లో దాడులు నిర్వహించి సుమారు 1కోటి 73 లక్షల నిషేధిత నల్ల మందు ఓపియను ఎక్సైస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.*



## కాంగ్రెస్ పార్టీకి
# ప్రజల నీరాజనాలు

- ఎంపీ అభ్యర్థి దానం తరపున డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతుల ముమ్మర ప్రచారం
- హస్తం గుర్తుకే మా ఓటు అంటూ తేల్చిచెప్తున్న తార్నాక డివిజన్ ప్రజానీకం

**హైదారాబాద్ మే 2 (జనం సాక్షి) :** సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు తార్నాక డివిజన్ లోని ఇసుక బావి, జీఎన్బీ నగర్, ఇందిరానగర్, బుగ్గల బస్తీ, చంద్రబాబు నాయుడు నగర్, సత్తి రెడ్డి నగర్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల, ఓల్డ్ లాలా పేట్, లాలాపేట్ ప్రధాన రోడ్డు ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి దానం నాగేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన డిప్యూటీ మేయర్ మోతె

మిగితా 2లో

రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారిన కేసీఆర్ మురికిని
## నగరం పట్టిన మూసీ నది మురికిని వదిలిస్తా

- అన్ని వర్గాల ప్రజల అభివృదే కాంగ్రెస్ పార్టీ అంతిమధ్యేయం
- చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి స్పస్టీకరణ



2

## ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో పూర్తిగా విఫలం
- చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం పక్కా
- 12 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- 96 బీసీ కులాలను ఏకం చేసిన గొప్ప నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

# ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు





- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో పూర్తిగా విఫలం
- ప్రజలంతా కసిగా కారు గుర్తుకు ఓటు వేసి అబద్ధాల ప్రచార కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం పక్కా
- 12 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపుఖాయం
- 96 బీసీ కులాలను ఏకం చేసిన గొప్ప నాయకులు కాసాని జ్ఞానేశ్వర్
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

తాండూరు మే 2(జనంసాక్షి) గడిచిన ఐదు నెల ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు నియోజకవర్గాల్లోని లక్ష్మినారాయణపూర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.కేసీఆర్ బస్ యాత్రకు అన్యూహ్య స్పందన వస్తుందని 12 సీట్లలో బీఆర్ఎస్ గెలుస్తుందని నివేదికలు రావటంతో బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కై కేసీఆర్ 48 గంటలు ప్రచారాన్ని అడ్డుకుంటు న్నారన్నారు.5 నెలల్లో రేవంత్ పరిపాలన చూసి కేసీఆర్ ని ఎందుకు వదులుకున్నాం అని నేడు ప్రజలు బాధపడుతున్నారన్నారు. కేసీఆర్ పాలనలో రెప్పపాటు కరెంట్ పోకుండే...ఇపుడు తరుచూ పోతుందన్నారు.మోడీ,రేవంత్ రెడ్డిలు ఎన్నికల ప్రచారాల్లో మాట్లాడింది కనిపించటం లేదా అని ప్రశ్నించారు.96 బీసీ కులాలను ఏకం చేసిన గొప్ప నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించుకుని సత్తా చాటాలన్నారు.పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కోసం పార్లమెంట్ లో గట్టిగా పోరాటం చేస్తారన్నారు.కేసీఆర్ తయారు చేసిన ఇద్దరు నేతలే కాసాని జ్ఞానేశ్వర్‌కి పోటీగా వస్తున్నారని, వారిద్దరికీ ఓటుతో బుద్ధి చెబుతాం అన్నారు.2 లక్షల రుణమాఫీ,4 వేల పెన్షన్, రైతు బంధు ఎకరాకు 15 వేలు డిసెంబర్ 9 నాడే ఇస్తామని నేటికి ఇవ్వలేదని,గతంలో ఇచ్చిన రైతు బంధు కూడా నాలుగు,ఐదు ఎకరాల వరకే ఇచ్చారని,పెన్షన్లు రెండు వేల రూపాయలే ఇచ్చి ఒక నెల 25 వ తేదీన,మరొక నెల ఇవ్వనే లేదన్నారు. ప్రజలంతా కసిగా కారు గుర్తుకు ఓటు వేసి అబద్ధాల ప్రచార కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు.ఆగస్ట్ 15 వ తేదీన 2 లక్షల రుణమాఫీ చేస్తామని దేవుళ్ళ మీద ముఖ్యమంత్రి ఒట్టు వేస్తున్నారని,ఆ మాటలను ప్రజలు నమ్మటం లేదన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం పదేళ్లు ఏమి చేయలేదని,మోడీని చూసి ఓట్లు వేయమని బీజేపీ అభ్యర్థి అభ్యర్థిస్తున్నారని పేర్కొన్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అని,ఒక్క విద్యాలయం ఇవ్వలేదని,పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలేదని విమర్శించారు.కళ్యాణాలక్ష్మి లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.పాలన అనుభవం లేక రాష్టం అస్త్యవ్యస్తంగా మారిందని,200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని,24 గంటల్లో జాబితా ఇవ్వమంటే 4 గంటల్లోనే ఇచ్చిన నేటికి స్పందన లేదన్నారు.కేసీఆర్ కష్టాల్లో ఉన్న రైతుల వద్దకు వెళ్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నారని,ప్రజల పట్ల,రైతుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం అన్నారు.పచ్చని అడవులను పాడు చేసే రాడార్ వ్యవస్థను గతంలో కేసీఆర్ అడ్డుకుంటే నేడు ప్రభుత్వం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు.బిఆర్ఎస్ పార్టీ చేవేళ్లపార్లమేంట్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు అదికమేజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజల నీరాజనాలు

శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లల్లో నివసిస్తున్న బస్తీవాసులను ఆప్యాయంగా పలకరించి రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వ పాలన ద్వారా అర్హులైన ప్రతీ లబ్దిదారుడికి లబ్ది చేకూరెలా అండగా నిలబడుతామని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం కీలకమని, ఇక్కడ నుండి గెలిచినా పార్టీ కేంద్రంలో అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేసారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా అధికారాన్ని చేపడితే ఇందిరమ్మ రాజ్యంలో వందేళ్లలో జరిగే అభివృద్ధిని పదేళ్లలో చేసి చూపెడతమని ప్రజలకు భరోసా ఇచ్చారు. స్థానికంగా ఉన్న ప్రతీ సమస్యను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత నాణ్యమైన మౌలిక అవసరాలను తీర్చేలా అటు పార్లమెంట్ లో, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాంగ్రెస్ పాలన ఉంటుందని స్థానికులకు హామీ ఇచ్చారు.

## కాటేదాన్‌లోని గోదాంలో నిషేధ
# నల్లమందు ఓపియం పట్టివేత

**రాజేంద్రనగర్, మే 2( జనం సాక్షి)**



గురువారం విశ్వసనీయ సమాచార మేరకు రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ ,ఎపిఇఎస్ శ్రీనివాస్ రెడ్డిలు కలిసి డిస్ట్రిక్ట్ టాక్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రాజస్థాన్ నుంచి హైదరాబాద్కు టీఎస్ 08 ఎఫ్ ఆర్ 353 బొలెరో వాహనంలో 27 కేజీల నిషేధిత ఓపియం పాపి పౌడర్, 11 కేజీల ఓపియం స్ట్రా అస్క్,1000 కేజీల టొబాకో ఓపియం మిక్చర్ , 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని వీటి విలువ సుమారు రూ. 1 కోటి 73 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ మాట్లాడుతూ బాబుల్ రెడ్డి నగర్ లోని ఓ గోదాం లో అజార్ అనే వ్యక్తి గోదాముల్లో అక్రమంగా బ్రాండ్లకు సంబంధించిన ప్యాకింగ్ కవర్లో నల్లమందు ఓపియం కలిపి అమ్ముతున్నట్లు ఓ నిందితున్ని పోలీసులు అరెస్టు చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నారని , ఓ నిండుతుని పై ఎన్ డి పి ఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ అక్రమ నల్ల మందు ను వివిధ బ్రాండ్ ప్యాకింగ్ లో నల్లమందు ను కలిపి ఒక్కో ప్యాకెట్‌ను రూ.3000 లకు అమ్ముతున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు, టాస్కోఫర్స్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.



# భరత్ నగర్ నాల..బరాబర్ కబ్జా

నాలాలను కబ్జా చేస్తుంటే మరి వాన నీళ్లు ఎట్టుకోవాలి ఎటు పోలేకనే వరద రోడ్లమీద పారుతుంది కాబట్టి కాలనీల్లో ప్రవేశిస్తున్న నీళ్లల్లో ఇళ్ళను ముంచేత్తుతోంది. ఎనలేని నష్టాన్ని చేకూరుస్తున్నారు. ఇలా భరత్‌నగర్‌లోని నాలాను పెద్ద ఎత్తున అక్రమనకు గురవుతున్న నాలాను ఆక్రమించుకొని పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నారు. తమకు రాజకీయ బలం ఉంది తమను ఎవరు ఏమి చేయలేరు అని కబ్జాకోరులు నాళాలను సైతం వదలడం లేదు. కబ్జాదారులకు ఓ ప్రజాప్రతినిధి అండదండలు దండిగా ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రజా ప్రతినిధి ప్రభుత్వ ఆదాయంతో నాలా పైనే కాంపౌండ్ వాల్ నిర్మించి అక్రమాలకు అండగా నిలుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ భూముల ధరలు విపరీతంగా పెరగడంతో కబ్జాదారులు పెట్రేగిపోయి నాలాను సైతం వదలకుండా ఆక్రమించి నాలాపైనే నిర్మాణం చేపడుతున్నట్లు తేలింది రాబోయే వర్షాకాలంలో వరద నీరు సాఫీగా వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకపోవడంతో స్థానిక కాలనీల వాసులు ఆందోళన చెందుతున్నారు.నాలా కబ్జా చేసి నిర్మాణాలు చేస్తుంటే అధికారులకు తెలిసి కూడా కనీసం పట్టించుకోకపోవడం రెవెన్యూ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు కబ్జాదారులతో చేతులు కలపారని స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే నాలను సైతం కబ్జా చేసేలా జిహెచ్ఎంసి అధికారులే ప్రోత్సహిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అంతే కాదు ఏకంగా జిహెచ్ఎంసి అధికారులే తమకు పర్మిషన్ ఇచ్చారని కబ్జాదారుడే చెప్తున్నా మాటలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీలైన త్వరగా నిర్మాణాలను తొలగించకపోతే భవిష్యత్తులో వరదనీటి సమస్యలు పునారవృత్తమవుతాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారిన కేసీఆర్ మురికిని
# నగరం పట్టిన మూసీ నది మురికిని వదిలిస్తా

**శేరిలింగంపల్లి, మే 02 (జనం సాక్షి) :**



ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధి ప్రేమ్ నగర్, మాదాపూర్ డివిజన్ పరిధి ఆదిత్యనగర్ బస్తీలో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ తదితరులతో తోకలిసి ముఖ్యమంత్రి మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతిఒక్కరు తమ బాధ్యతగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని స్థానిక ప్రజలను కోరారు. ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను ప్రవేశపెట్టి అమలుపరిచిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పదివేల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని దొంగల ముఠా 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లోకి నెట్టిందని, వీరి అరాచక పాలనకు పరాకాష్టగా తెలంగాణ ప్రజలు గులాబీ పార్టీకి రాజకీయ సమాధిని కట్టి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారన్నారు. ఢిల్లీలో ప్రధాని మోడీ, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అనే కేడి పోటాపోటీగా ఇటు రాష్ట్ర మనుగడను, అటు దేశ ప్రగతిని పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. ఒకరు కుటుంబ పాలనకు ప్రాధాన్యత నిస్తే... మరొకరు మతతత్వ రాజకీయాలను పెంచి పోషించడంతోపాటు ముస్లిం మైనారిటీలు, ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల రిజర్వేషన్లను రద్దు చేయడంతోపాటు అభివృద్ధి నిరోధకులుగా చరిత్రకు ఎక్కుతారని ముఖ్యమంత్రి దుయ్యబట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగమవ్వడానికి, తను సమస్యలపై పూర్తి అవగాహనవున్న వ్యక్తిగా... వాటికి పరిష్కారం చూపగలిగే ప్రజానాయకుడిగా అటు రాష్ట్ర ప్రజలకు, ఇటు శేరిలింగంపల్లి ప్రజలకు తోడుగా ఉంటానని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి మద్దతు పలకాలని రేవంత్ రెడ్డి సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలకు తనదైన రీతిలో పరిష్కారం చూపించిన నాయకుడుగా ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి చేవెళ్ల పరిధిలోవున్న నియోజవర్గాల నాయకులకు, ప్రజలకు ప్రతి నిమిషం అందుబాటులో ఉంటూ గడిచిన 5 సంవత్సరాలలో ఎన్నో సమస్యలను పార్లమెంట్ లో లేవనెత్తి వాటికి పరిష్కారం చూపెట్టడంలో సఫలీకృతమయ్యారని, అలాంటి ప్రజా నాయకుడికి శేరిలింగంపల్లి ప్రజలంతా అమూల్యమైన ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా దేశ భావిభారత ప్రధానిగా రాహుల్ గాంధీని గెలిపించుకునే దిశగా మనవంతు ప్రయత్నంగా చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి ప్రచారంలో పాల్గొనాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మతతత్వ, కుట్రపూరిత భారతీయ జనతాపార్టీ అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ... మత రాజకీయాలను ప్రేరేపిస్తున్న తీరును ఓటర్లకు తెలియజేస్తూ కేంద్ర కాంగ్రెస్ మానిస్ఫెస్టో లో వివరించిన 5 న్యాయ వాగ్ధానాలను ప్రజలకు చేరవేసేలా ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గడపగడపకు జోరుగా బిజెపి పార్టీ ప్రచారం





## ఓటర్లు బిజెపి పార్టీ వైపు మొగ్గు

**బషీరాబాద్,మే 02 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ మండల పరిధిలో మంతట్టి గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్ కుమార్ గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ కేంద్ర ప్రభుత్వం 20 నుండి 40 లక్షల నిధులు ఇచ్చి సర్పంచ్ లను ఆదుకున్నామని,పేదవారికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చామని,తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా రేషన్ బియ్యం అందజేస్తున్నామని, సంవత్సరానికి రైతులకు మూడు సార్లు పీఎం కిసాన్ క్రింద 2000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని,ఇలా మరెన్నో పథకాలు పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన బిజెపి పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను, యువకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రాఘవేందర్,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాజ్ కుమార్ కుల్కర్ణి,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్,అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్,మండల ఇన్చార్జి బంటారం భద్రేశ్వర్,బిజెపి పార్టీ దళిత సీనియర్ నాయకులు తుల్జప్ప,మాజీ సర్పంచ్ విభూది దశరథ్,బిజెపి నాయకులు ఎస్.ప్రభాకర్,టి.మోహన్, బి.వెంకటేష్, రాములు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# భాజపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ. రమేష్ కుమార్.



**తాండూరు, మే 02 (జనం సాక్షి) :** లోక్ సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ. రమేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పెద్దేముల్ మండలం గోట్లపల్లి మాజీ సర్పంచ్ పద్మమ్మ తనయుడు శేఖర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. తాండూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ. రమేష్ కుమార్ సమక్షంలో మాజీ సర్పంచ్ తనయుడు శేఖర్ కు బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ. రమేష్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం మోడీని మూడోసారి ప్రధాని చేయడమే లక్ష్యమన్నారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం బిజెపి పార్టీలో చేరినట్లు శేఖర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ సాగర్,రాంరెడ్డి, రమేష్, శీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటింగ్ సౌకర్యం

### మే 4 న హెూమ్ ఓటింగ్

### సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

**తాండూరు మే 2(జనంసాక్షి) :** తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సహా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ఫారం 12-(డి) ద్వారా దరఖాస్తు చేసుకున్న వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటింగ్ సౌకర్యం మే 4వ తేదీ న సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తాండూర్ నియోజకవర్గంలో 85 సంవత్సరాల పైబడిన 16 ఓటర్లు , దివ్యాంగులు 25 ఓటర్లు, మొత్తం 41 ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు రూట్ల ద్వారా వీరికి ఓటింగ్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్లు తారా సింగ్, కిషన్, వెంకటేష్, మునిరుద్దీన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**మహేశ్వరం, మే 2, (జనం సాక్షి)** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, బీసీ ఫెడరేషన్ కులాల మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రోజు రవీంద్ర చారి పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో గల మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీలో లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు సాధనకై ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు ఇప్పటికే ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లలో బిఆర్ఎస్ దోపిడి పాలన తో విసిగిపోయారని తెలిపారు, అదే క్రమంలో గడిచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్,యువ వికాసం హామీలను



ప్రజలు గుర్తించాలని అన్నారు,అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ నుంచి మన గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నెంబర్ జటావత్ రవి నాయక్, బాలకృష్ణ గౌడ్, స్వామి నాయక్, గిరిబాబు, శివ, విష్ణు,గండికోట అంజయ్య, శ్రీనివాస్ కుమార్ కుమార్, పద్మా రెడ్డి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం టౌన్‌లో ప్రచారం



**కొడంగల్ ఏప్రిల్ 02(జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ టౌన్‌లో బస్టాండ్ పక్కల హెూటల్, షాప్ లలో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఎస్ఎం గౌసన్ కొడంగల్ టౌన్‌లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వంశీ చెంద్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం గౌసన్, ఆశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారం 12 సమర్పించిన వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు అవకాశం

రాజేంద్రనగర్,మే3( జనం సాక్షి ) : రాజేంద్రనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ 10-చేవెళ్ల పార్లమెంట్ లోని ఫారం 12 సమర్పించిన వారికి ఓటు హక్కు వినియోగించుకునెందుకు అవకాశం కల్పిస్తున్నట్లు రాజేంద్రనగర్ ఏఆర్ఓ, ఆర్డిఓ కె. వెంకట్ రెడ్డి తెలిపారు.తేదీ 3-5-2024, నుండి 8 -5 -2024 వరకి పోలింగ్ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించబడుతుందని, సమయం ఉదయం 9 నుండి సాయంత్రం గం. 5 వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## బూర నర్సయ్య గౌడ్ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి

### యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష



**ఇబ్రహీంపట్నం, మే 2 (జనం సాక్షి) :** యాచారం మండలం మల్కిజుగూడ గ్రామంలో బీజేపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బురనర్సయ్య గౌడ్ కు మద్దతుగా మండల ఎంపీపీ కొప్పుసుకన్య బాషా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత పదేండ్లలో ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి గురించి వారికీ వివరించారు. అలాగే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ ల పేరుతో అధికారపీఠం ఎక్కి వంద రోజుల్లో అమలు చేస్తానని ఇప్పటివరకు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసారని మండిపడ్డారు ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరేష్ బూతు అధ్యక్షులు రవి,రవిచందర్, శ్రీకాంత్, శివ, విజయ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

### బిఆర్ఎస్ క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ చారి



**తాండూరు మే 2(జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం లభించిందని బిఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ చారి పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం వార్డ్ నెంబర్ 6 లో క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షులు గోపాల్ మరియు బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును ఆశీర్వదించాలని కోరారు. గడిచిన 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకు అందేలా చూసామని తెలిపారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచిన ఎలాంటి పథకాలు అందడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు ఉన్నారు.

## దౌల్తాబాద్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**దౌల్తాబాద్ మే,02(జనం సాక్షి):** దౌల్తాబాద్ మండలంలో బిఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్ మండలం లోని రాయలగుట్ట తండా మాజీ సర్పంచ్ నరేందర్ బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు వార్డు మెంబర్లతో జానకి బాయ్, చారి నాయక్, రాయల గుట్ట తండా బిఆర్ఎస్ పార్టీ 50 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, జంగం వీరన్న, ఎంపిటిసి దస్తప్ప మంజుల, బి భీమ్ రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లో విజయం

### ఆగస్టు 15 రెండు లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ : మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య



**మోమిన్ పేట మే 2 (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కేంద్రంలో అధికారం చేపట్టిన వెంటనే వ్యవసాయ రైతుల రుణాలు రెండు లక్షల రూపాయలు ఆగస్టు 15 మొత్తం మాఫీ చేస్తామని 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు అన్నారు తెలంగాణ శాసనసభ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం ప్రసాద్ కుమార్ నాయకత్వంలో వికారాబాద్ ప్రాంతంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య మాజీ వైస్ ఎంపీపీ పి అమరేందర్ రెడ్డి నాయకత్వంలో మురంగపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఉపాధి హామీ కూలీల దగ్గర పొలాల వద్ద ప్రచారం నిర్వహించారు వెంకట్ మానేయ బాబు పులికాది బాబు అనంతయ్య నర్సింలు మల్లారెడ్డి మల్లయ్ వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## సురంగల్‌లో కాంగ్రెస్‌లో వివిధ పార్టీల నుంచి వారి చేరికలు



**మొయినాబాద్ మే 2 (జనం సాక్షి) :**
మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో బిజెపి బీఆర్ఎస్ నుంచి చేరికలు. సురంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిర్ధుల మహేందర్ రెడ్డి గడ్డం వెంకట్ రెడ్డి , ఈగ రవీందర్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిజెపి చెందిన నాయకులు కార్యకర్తలు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు యాలాల గౌతంరెడ్డి, టిఆర్ఎస్ నుంచి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బే గరి రాజు, నాయకులు గడ్డం మహేందర్ రెడ్డి, కమ్మరి శ్రీనివాస్ చారి,ఈగ సాయి రెడ్డి, కందికొండ మహేష్ గౌడ్, మెటీగారి బంటి, ఉప్పరి సందీప తదితరులు వాటిలో చేరారు. కార్యక్రమంలో టి పి సి సి కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్ మండల పార్టీ అధ్యక్షుడు తమ్మల మానేయ, కేబుల్ రాజు, సీనియర్ నాయకులు డి మహేందర్ రెడ్డి, నిర్ధుల కృష్ణారెడ్డి కందికొండ నరసింహ గౌడ్, దారిటి కృష్ణారెడ్డి, ఉప్పర్ మాణిక్యం, చంటి తదితరులు పాల్గొన్నారు.



## పొన్నాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

శామీర్ పేట్ (జనంసాక్షి ):
శామీర్ పేట్ మండలం పొన్నాల గ్రామంలో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంను ఎంఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపిటిసి మౌనిక, మండల సెక్రటరీ సతీష్ రెడ్డి ప్రచారకార్యదర్శి కలికోట ప్రభాకర్ గ్రామ అధ్యక్షుడు రమేష్ మాజీ సర్పంచ్ శంకర్ శివశంకర్ భూపాల్ కృష్ణ రెడ్డి కృష్ణ భిక్ష పతి రత్నం యూత్ నాయకులు శ్రీకాంత్ హరీష్ గ్రామ నాయకులు పాల్గొన్నారు .

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎన్నికల అధికారి ప్రియాంక శుక్ల



**శామీర్ పేట్ (జనం సాక్షి ):**
ఎన్నికల పరిశీలన అధికారి ప్రియాంకా శుక్లా శామీర్ పేట మండలంలోని పోలింగ్ కేంద్రములను ఆకస్మిక తనిఖీ నిర్వహించి అందులోని కనీస వసతులని పరేశీలించి పోలింగ్ కేంద్రంలోని బిఎల్ఓలతో ఓటరు స్లిప్ ల పంపిణీ గురించిన వివరాలు అడిగి తెలుసుకొన్నారు,ఈ కార్యక్రమంలో షామీర్ పేట్ తాహసిల్దార్ యాదగిరిరెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కుమార్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఈనెల 6న నిర్వహించనున్న మైనారిటీ సమావేశాన్ని విజయవంతం చేయండి.. ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ మే 2 (జనం సాక్షి)**
ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల ఆరవ తేదీన నిర్వహించనున్న మైనారిటీ నాయకులతో సమావేశాన్ని విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మైనార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని మైనార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, మక్సుద్ అలీ, డాక్టర్ హుస్సేన్, యూసుఫ్, సలీం జావిద్ బేగ్, ఇబ్రహీం ఖాన్, ఎండి ఫిరోజ్, మోయిస్, హర్షద్, నదీమ్ రాయి, షన్ను, మూసా ఖాన్, మంజూరలి తదితరులు పాల్గొన్నారు.

## నందారంలో ఇంటింటి ప్రచారం



**కోడంగల్ రూరల్ ( జనం సాక్షి) :**
గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులు రాజమురి రాజశేఖర్ రెడ్డి బంటు రాజగోపాల్ బండ్లగొండ పెద్ద కృష్ణారెడ్డి బి తిమ్మారెడ్డి ఎండి యూసుఫ్ అర్జున్ రాములు సుమారు 20 మంది కాంగ్రెస్ యువజన నాయకులు చేతి గుర్తుకు ఓటేయాలని ఎంపీ వంశి చంద్ రెడ్డి ని గెలిపించాలని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఇంటింటికి తెలుపుతూ ముమ్మరంగా ప్రచారం చేపట్టినారు

## అయ్యప్ప స్వామి దేవాలయానికి విరాళ అందించిన దాత



**బషీరాబాద్, మే 02 (జనం సాక్షి)**
బషీరాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయానికి జీవన్గి గ్రామం సిరెల్లి మాధవ రెడ్డి కుంటుంబ సభ్యులతో కలిసి 18000 వెయ్యిల రూపాయల నగదును విరాళంగా దేవాలయం చైర్మన్ గురు స్వామి సాయిలు గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ ఠాగూర్, విశ్వనాథ్ కథం, పాల్గొన్నారు.



## శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ మే 2 ( జనం సాక్షి)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడు, 26వ డివిజన్ లోని శ్రీనివాస్ నగర్ లో గల శ్రీ శ్రీనివాస అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్రరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత తో పాటు క్రమశిక్షణ లభిస్తుందన్నారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో భగవంతుని ధ్యానం ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, నాయకులు సాంబశివారెడ్డి, దశరథ్, స్వామి, అనిల్, స్టాలిన్ రెడ్డి, బొబ్బ శ్రీనివాస్, మేకల మధుసూదన్, బిక్షపతి మహిళా నాయకురాలు అర్పిత ప్రకాష్, శిల్పా స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలతో ప్రజల బతుకులను ఆగం చేశారు





- పెంచిన ఆసరా పింఛన్లు 4000 రూపాయలు ఎప్పుడు ఇస్తారు. జడ్పిటిసి నిరటి తన్విరాజు

శంషాబాద్, మే 2 (జనంసాక్షి ) శంషాబాద్ మండల పరిధిలోని కవ్వగూడ , చౌదరిగూడ గ్రామాలలో మండల ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి నిరటి తన్విరాజు ఆధ్వర్యంలో చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను బలపరుస్తూ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జడ్పిటిసి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు గ్యారెంటీలను నమ్మి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. గ్యారెంటీ ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సరైన సమయం వచ్చిందన్నారు. ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. 10 సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూన్నా బిఆర్ఎస్ ప్రభుత్వాని కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేశారు. నేడు గ్రామాల్లో సాగునీరు తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. వేసవికాలంలో నిమిషం కూడా కరెంటు కోతలు లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో విపరీతమైన కరెంటు కోతలతో రైతులను ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. రైతు భరోసా పేరుతో రైతులను సర్వనాశనం చేశారు, రుణమాఫీకి దిక్కు లేదు కానీ రైతు భరోసా కు 15 వేల రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వం ఏర్పాటు చేసి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఇవ్వలేదు. మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రజలను నట్టేట ముంచిందన్నారు. యువ వికాసం విద్యార్థులకు ఐదు లక్షల రూపాయలు చేయూతని ఇస్తామన్నారు. వాటికి దిక్కులేదు, ఆసరా పింఛన్లు 2000 రూపాయల నుంచి 4000 రూపాయలు పెంచుతామన్నారు. పెంచారా? తెలంగాణలో ఆసరా పింఛన్లు 4000 రూపాయలు ఇచ్చారా అంటూ నిలదీశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వలేదు, ఇలాంటి బూటకపు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను గారడి చేసి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పోయే రోజుల దగ్గర పడ్డాయని జడ్పిటిసి నిరటి తన్విరాజు మండిపడ్డారు.
ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బుర్కుంట సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, నిరటి రాజు ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,నిరటి శేఖర్, అశోక్, రాజు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షునిగా కొండాపురం శ్రీశైలం

**ఇబ్రహీంపట్నం మే 2 (జనం సాక్షి)**



నంది వనపర్తి భారత రాష్ట్ర సమితి పార్టీ నూతన గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ తెలిపారు. గురువారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్, తాజా మాజీ ఉప సర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. బీ ఆర్ఎస్ పార్టీ నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపెడితే నేడు రాష్ట్ర ప్రభుత్వం వాటిని విస్మరిస్తుందన్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు ఉన్న కార్యకర్తలే అసలు సిసలైన కార్యకర్తలని వారికి పార్టీ ఎప్పటికీ వెన్నంటు ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గం లో గ్రామ శాఖఅధ్యక్షునిగా కొండాపురం శ్రీశైలం, ఉపాధ్యక్షునిగా బర్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా యాంజాల చంద్రకాంత్, ప్రచార కార్యదర్శిగా నిట్టి బీరప్ప, కోశాధికారిగా గౌర శేఖర్, ముఖ్య సలహాదారు గా వర్త్యావత్ రాజు నాయక్, మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి, యంజాల యాదయ్య ,సామ బాలకృష్ణ ,యంజాల వెంకటేష్,యూత్ కమిటీ అధ్యక్షుడు పంది వంశీ,ఉపాధ్యక్షుడు భాషమోని లింగం,ప్రధాన కార్యదర్శి గడాల క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శిగా ములి శివకుమార్, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తామని ,తమపై నమ్మకం విశ్వాసంతో ఎన్నిక చేపడ్డ పార్టీ పెద్దలకు సీనియర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పార్టీ సీనియర్ నాయకులు ఐలాపురం నర్సిరెడ్డి, గడల నారాయణ, గడల అనంతం, ఇంజమల్ల దాస్, కొండాపురం దానయ్య పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

**ఎల్బీనగర్,మే 2 (జనం సాక్షి) :**



మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తన కూతురు మనీషా విస్తృతంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. హస్తినాపురం డివిజన్ శివ సాయి నగర్, అర్పిత ఎంక్లేవ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, విరాట్ నగర్ కాలనీ, సుభాష్ చంద్రబోస్ కాలనీ, దత్త నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిండి శశిధర్ రెడ్డి తో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత నాలుగు నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుపరుస్తూ ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆమె తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, అరవింద్, షకీర్ ,మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి.. సమస్యలన్నీ తీరుతాయి

## టీఎన్జీవోస్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :**




హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖ ఉద్యోగులు నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)ని సాదరంగా కలిసి సుమారు పది నెలలుగా పాసై పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ బకాయలు, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ విడుదల చేయటం లేదని తెలిపారు. మే, జూన్ మాసంలో పిల్లల పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, కాలేజ్ అడ్మిషన్లు, ఇతర అత్యవసర పనులకి డబ్బు అవసరమైనందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. టీఎన్జీఎస్ యూనియన్ కి ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని, ఉద్యోగులు అధైర్య చెందవలసిన అవసరం లేదని, సమస్యలు వెంటనే పరిష్కరించబడతాయని డా.ముజిబ్ తెలిపారు.



# బిజెఎంసిలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

రాజేంద్రనగర్,మే2 (జనం సాక్షి)

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎ బ్లాక్ ప్రెసిడెంట్ డప్పు నవీన్ కుమార్ ఆదేశాలతో 21వ వార్డులో స్థానిక కార్పొరేటర్ అనిత వెంకటేష్ ఆధ్వర్యంలో కాళీమందిర్ ఇంద్రారెడ్డి నగర్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బాగంగా హస్తం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ లు చంద్రశేఖర్, శ్రీనాథ్ రెడ్డి, అస్లాం బిన్ అబ్దుల్లా, సీనియర్ నాయకులు ప్రేమ్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, టింకు రెడ్డి, సంగారెడ్డి, రాజిరెడ్డి, నరేందర్, సదానంద్, ప్రవీణ్ ముదిరాజ్, యూత్ ప్రెసిడెంట్ అమీన్, తలారి ప్రేమ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, నవీన్ కుమార్, అజయ్ బాబు, సందీప్, వినయ్ రెడ్డి, శశి కుమార్, నరేష్ గౌడ్, సంపత్ గౌడ్ కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌దే సంక్షేమ పాలన

**మొయినాబాద్ మే 2 ( జనం సాక్షి):**

కాంగ్రెస్ తోనే సంక్షేమ పాలన పార్టీలో బలపెడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు ఆయన నివాసంలో వివిధ నాయకులు పెద్ద మంగళారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోట్ల నరోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ చేగు రామకృష్ణ గౌడ్ అండాపూర్ గ్రామానికి చెందిన సామ జగన్ రెడ్డి బాకారంగ్రామానికి చెందిన పంచలింగాల శ్రీనివాస్ రెడ్డి సాకలి శ్రీశైలం నరసింహ రాజా రవీందర్నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కేబీసీలో మినర్వా వెంచర్స్ వాటా కొనుగోలు

**ఖైరతాబాద్, మే 02 (జనం సాక్షి) :** రియల్ ఎస్టేట్ అభివృద్ధి రంగంలో ప్రముఖ సంస్థ అయిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్(గతంలో కర్దా కన్స్ట్రక్షన్ లిమి టెడ్) మినర్వా వెంచర్స్ ఫండ్ నిర్మాణ బీఎస్ఈ వాటాను కొనుగోలు చేసినట్లు కేబీసీ గ్లోబల్ లిమి టెడ్ చైర్మన్, ఎండీ నరేష్ కర్దా గురువారం నగరం లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ వృద్ధి పథంపై ఆయన మాట్లాడుతూ కర్దా కన్స్ట్రక్షన్ లిమిటెడ్ ప్రపంచ రియల్ ఎస్టేట్ ల్యాం డ్స్కేప్ లో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న అవకాశాలపై ఉ త్సాహంగా ఉన్నామని చెప్పారు. తమ వ్యూహా త్మక బలమైన ప్రాజెక్టుల పోర్ట్ఫోలియో, విస్తరణపై స్పష్టమైన దృష్టి కలిగి ఉన్నామన్నారు.

# ముచ్చర్ల చందుకు ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం, మే 2 (జనం సాక్షి)**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం మాజీ ఎంపీటీసీ కొంగరి యాదగిరి కాళ్ల జంగయ్యలు తెలిపారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ముచ్చర్ల నందు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొంగరి యాదగిరి వీహెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య స్థానికులు మరికొందరు కలిసి ఘనంగా సన్మానించారు. పదోతరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన ముచ్చర్ల చందుకు తండ్రి వెంకటరమణ కొనియాడారు వెంకటరమణ ఉత్తిరిత్యా వ్యవసాయం చేసిన వారి పిల్లల చదువు కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యంజాల అంజయ్య, ముచర్ల నగేష్ , పంది బుగ్గరాములు, పంది సుధాకర్, కొంగరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**కోడంగల్ మే02(జనం సాక్షి):**



గ్రామలో చేపడుతున్న ఉపాధి హా మీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉషశ్రీ అన్నారు.కోడంగల్ మండలంలోని హుస్సేన్ పూర్ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను గురువారం పంచాయతీ కార్యదర్శి కోండన్నతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె కూలీలతో మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉంటున్నందున పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ను నీటిలో కలుపుకొని తాగాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలలు సక్రమంగా పనిచేస్తే సరైన వేతనం వస్తుందని సూచించారు.

# ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ : కొండా

**మహేశ్వరం, 2 మే (జనంసాక్షి) :**



భారతదేశాన్ని హిందూ ధర్మాన్ని రక్షిస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమే అన్నారు బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. గురువారం ఆయన మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం, సరూర్నగర్ లో నిర్వహించిన బిజెపి బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీకి పోటీనే లేదన్నారు. దేశము మొత్తం ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ నినదిస్తోందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రజలందరికీ అన్ని ఇస్తున్న ప్రతిపక్షాలు మాత్రం ఏమి ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. నగరాలు, పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందన్నారు. ఆ నిధులతోనే పట్టణ ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్యం, పార్కుల నిర్వహణ వంటి పనులు జరుగుతున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. కానీ గత ప్రభుత్వం మాత్రం ఆ విషయాలు ప్రజలకు చెప్పకుండా కాలేశ్వరాలు, కుంభకోణాలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన చెప్పారు. ఉదయం 4 గంటలకు నిద్ర లేచే మోడీ రాత్రి 11 గంటల వరకు దేశం కోసం పని చేస్తున్నారని అలాంటి నాయకుడే మరోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు.

# రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి ఇంటింటి ప్రచారం

**కీసర,మే 02 (జనంసాక్షి)**



మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్ వసుపతి రమేష్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో వివిధ కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షులతో కలిసి సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అభివృద్ధి కోసం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని వివిధ కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ శర్మ , శ్రీను, విఠల్ పాల్గొన్నారు.

# మూడోసారి ప్రధాని మోడీనే : ఈటెల రాజేందర్

- చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీలో చేరికలు



**కీసర, మే 02 (జనంసాక్షి) :** మూడోసారి ప్రధాని మోడీనే అని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో నుండి పలు వార్డులో నుండి కార్యకర్తలు,ప్రజలు భారతీయ జనతా పార్టీలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి నాగేశ్వర్ రావు, పెంట చంద్రమౌళి, శ్రీనివాస్ ఎరుకుల, కరుణాకర్ దుడుక, సుభాష్ మార్తా, పృథ్వీ రాజ్, యెలగందుల నరహరి, చిక్కా శ్రీనివాస్, బాలనర్సయ్య పడిగె, బద్రు నాయక్, చంద్రశేకర్, జె.ప్రహ్లాద్, కందగట్ల బాల్‌రాజ్, పులకుర్తి సతీష్, పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు అక్కల సురేష్ కుమార్, మధుసూదన్ వెంగళ, రవీందర్ రెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి తదితరులు

# ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఎనుముల కొండల్ రెడ్డి



**ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (జనం సాక్షి )** ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి ఎ నమల రేవంత్ రెడ్డి తమ్ముడు ఎనముల కొండల్ రెడ్డి అన్నారు. మినర్వా గార్డెన్స్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎ నమల రేవంత్ రెడ్డి తమ్ముడు ఎనముల కొండల్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ చైర్మన్ నల్ల రఘు మా రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగాకొండల్ రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా అందజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు అందరూ కూడా సమిష్టిగా కష్టపడి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరినారు. అనంతరం చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి శ్రీపాల్ రెడ్డి జిట్టా సురేందర్ రెడ్డి ఓరుగంటి వెంకటేష్ గౌడ్, జంగయ్య గౌడ్ భాను ప్రకాష్ రెడ్డి శివ దాసరి వెంకటేష్ నోముల రవీందర్ గౌడ్ జక్కా సందీప్ నిష్కాంత్ రెడ్డి గౌతంరెడ్డి బాలకృష్ణ పూల నాగరాజు రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్ : కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.నివేదిత, బోర్డు మాజీ సభ్యులు, ముఖ్య నేతలతో ఎన్నికల ప్రచార సరళిపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌లో దివంగత ఎమ్మెల్యే సాయన్నకు 30 ఏళ్ల అనుబంధం ఉందని, నియోజకవర్గ ప్రజలందరూ సాయన్న కుటుంబ సభ్యులేనని తెలిపారు. సాయన్న బిడ్డ నివేదితకు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని, ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఏడాది కాలంలోనే తండ్రిని, చెల్లిని కోల్పోయిన అభ్యర్థి నివేదితకు ప్రజలందరూ దీవెనలు అందించాలని కోరారు.నాటి సీఎం కేసీఆర్, కేటీఆర్ సహకారంతో కంటోన్మెంట్‌లో సాయన్న ఎన్నో అభివృద్ధి కార్యాక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ఏరియా రక్షణ శాఖ ఆధీనంలో ఉన్నప్పటికి సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యేలా చొరవ చూపారని గుర్తు చేశారు. సాయన్న బిడ్డ నివేదితను కడుపులో పెట్టుకొని కాపాడుకోవల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. అలాగే మల్కాజ్‌గిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థులిద్దరు నాన్ లోకల్ అని, లోకల్ అయిన రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమన్నారు

# హబీబ్‌నగర్‌లో ప్లంబర్ దారుణ హత్య

హైదరాబాద్ : హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్లంబర్ దారుణ హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో ప్లంబర్ అయూబ్(39)ను అతడి మామ, బామ్మర్ది కొట్టి చంపిన ఘటన గురువారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మాసాబ్‌ట్యాంక్‌లో నివసించే అయూబ్ ప్లంబర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.

# నేను బతికున్నంత వరకు నా ఆశ.. నా శ్వాస.. చేవెళ్ల ప్రజలే...

- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

**చేవెళ్ల, మే 01 (జనంసాక్షి)** నా ఆశ నా శ్వాస చేవెళ్ల ప్రజలే అని నేను బతికున్నంత వరకు చేవెళ్ల ప్రజలకు అందుబాటులో ఉంటానని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో భాగంగా రంజిత్ రెడ్డి గురువారం రాత్రి చేవెళ్ళలో రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ళ నియోజకవర్గం నుంచి ఈ రోడ్ షోకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరైయ్యారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద సముద్రం చాలా సీనియర్ నాయకులు ఉన్నారు. అలాంటి పార్టీలో మమ్ములను ఆదరించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ...యుద్ధానికి సిద్ధమా అంటూ... నాశ నా శ్వాస చేవెళ్ల ప్రజలు అన్నారు. చేవెళ్ళ ప్రజలకు నేను తెలియకపోయినా నన్ను ఆశీర్వదించిదీవించారు. గతంలో పార్లమెంట్ లో ప్రమాణస్వీకారం చేసిన క్షణం చేవెళ్ల ప్రజలు గుర్తు కొచ్చారన్నారు. ఐదు సంవత్సరాల అందరితో కలిసి ఉన్న. 1975 లో నిర్మించిన బస్టాండ్ ను ప్రయాణికులకు సరిపొకపోవడంతో సంత నిధులతోబస్టాండ్ కట్టిస్తానంటే ప్రభుత్వమే నిధులు మంజూరు చేయించిందన్నారు. చేవెళ్ల ప్రాంత క్రీడాకారుల కోసం 50 లక్షల సొంత నిధులతో స్టేడియం నిర్మించనున్నారు. 111 జీఓ కోసం పట్టుబడి చేపిచ్చింది. బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలనుదృశ్యాలు నితిష్ గడ్కరికి చూపించిన 150 ఫీట్ లకు అవకాశం ఉందంటే పట్టుబట్టి మంజూరు చేయించనన్నారు. రోడ్డు విషయంలోప్రజలకు మేలు చేస్తే గ్రీన్ ట్రిబ్యునల్ కేసు వేసి ఆపేశారు. మనదేశంలో పేదరికం ఉందిపేదలు ఉన్నంతకాలం సంక్షేమ పథకాలు కావాలి. బిజెపి ఉచిత పథకాలు తీసేస్తారని యువతను మభ్యపెట్టింది బిజెపి పార్టీ.140కోట్ల జనాభాలో అత్యధిక శాతం యువత ఉన్నరు. వారిని ఓటు బ్యాంకు కోసం జై శ్రీరాం నినాదం వల్లించారు. ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చారు. 70 లక్షల ఉద్యోగాలు రావాలి ఎందుకు రాలేదన్నారు. యువతను మబ్బు 15 లక్షలు అకౌంట్లో వేస్తామన్న హామీలు ఏమైనా ఉన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలో 35 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇస్తే బిజెపి కష్టాలు ఇస్తుంది. రామాలయ నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇచ్చాను. దేవుడు ఎప్పుడు గుండెల్లో ఉంటదో భక్తీ ఎప్పుడు గుండెల్లో ఉండాలి భక్తికి కులమానం ఉండదు. యువతకు ఏం చేసింది 15 లక్షలు ఏమయ్యాయి నల్ల చట్టాలు తెచ్చారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కూటమి ముందంజలో ఉంది. కొండ విశ్వేశ్వర్ రెడ్డి నాపై ఆరోపణలు చేస్తే ఖబర్దార్. నేను తప్పులు చేసినప్పుడు పడుకున్నాడా అనీ ప్రశ్నించారు. కోవిడ్ టైంలో దర్వాజ దాటలేదన్నారు. కోవిడ్ లో ప్రజలకు సహకరించిన నాకు బరువు బాధ్యత ఉంది. సానిటైజర్ తీసుకుని దర్వాజ దాటనే విశ్వేశ్వర్ రెడ్డి అపోలో హాస్పిటల్ లో ఎవరికి ఎంత డిస్కౌంట్ ఇచ్చావు ప్రశ్నించారు. 5 వేల కోట్లు ఉన్నాయి ఆయనను కాదని నన్ను ఆదరించారని అలాంటి చివరి ప్రజలను ఎలా మర్చిపోతాను అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి పైసలున్న బంగారు కొండ అయితే నేను చేవెళ్ల ప్రజలకు అందుబాటులో ఉండే బంగారు కొండను అన్నారు. ఆరు సంక్షేమ పథకాలతో పాటు రాహుల్ గాంధీ మరో సంక్షేమ పథకం మహిళాలకు ప్రతి యేట లక్ష రూపాయలుతో మన ముందుకు వస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలలో 4 గ్యారెంటీలు అమలు అమలు చేశామన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే మరో ఆరు సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తామని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే చెయ్యి గుర్తుకే చెయ్యి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ బండారి శైలజా రెడ్డి, చేవెళ్ల జెడ్పిటిసి సభ్యురాలు మాలతి కృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షులు సమతా వెంకట్ రెడ్డి, సరిత గోనె ప్రతాపరెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల యువ కాంగ్రెస్ నాయకుడు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు పడాల ప్రభాకర్, రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, భీమయ్య, పడాల రాములు, ఎంపిటిసి గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మల్గారి మల్లా రెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, చేవెళ్ల మండలంలోని సర్పంచ్లు ఎంపీటీసీలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



